


# నవభూమి

## జిల్లా అనుబంధం

02 మే,2025 శుక్రవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్ష నిర్వహణ
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి
- మధ్యాహ్నం 1.30 నిమిషాల తర్వాత గేట్ మూసి వేత
- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి
- 2739 మంది అభ్యర్థులకు 6 పరీక్షా కేంద్రాలు సిద్ధం
- పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదు
- నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో,మే01:** వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.

# బెటాలియన్ క్యాంపును సందర్శించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ 6వ బెటాలియన్ ను గురువారం కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ నూతనంగా శిక్షణ పొందిన ఎస్ డి ఆర్ ఎఫ్ ( స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ) 100 మంది సభ్యులతో కూడిన బృందంతో ముచ్చటించి ఆపదల సమయంలో వారు చేపట్టే చర్యలను, వారి వద్ద ఉన్న పరికరాలను పరిశీలించి వాటిని ఏ విధంగా ఉపయోగించాలో అడిగి తెలుసుకున్నారు. అనంతరం బెటాలియన్ లో నూతనంగా నిర్మించిన ఓపెన్ జిమ్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు. బెటాలియన్లు నూతనంగా ఏర్పాటు చేసిన మట్టితో ఇటుకల తయారు, సి ఎస్ ఈ బి యంత్రములు పరిశీలించి, ప్రయోగాత్మకంగా మట్టి ఇటుకలతో రోడ్డు తయారీ చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. బెటాలియన్ అభివృద్ధి పనుల గురించి బెటాలియన్ అసిస్టెంట్ కమాండర్ అబ్దుల్ రషీద్, బెటాలియన్ ఉన్నత అధికారులతో కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.

# 400 ఆపరేషన్లు పూర్తి చేసిన డాక్టర్ బిందుపల్లవి





**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:** ప్రముఖ ప్రసూతి సంతాన సాఫల్య వైద్యురాలు బిందుపల్లవి సేవే లక్ష్యంగా ఉచిత ఓపి,హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి మన్ననలు పొందుతున్నారు. రూ.17 వేలకే ఆపరేషన్లను చేస్తున్నారు. అత్యంత తక్కువకి ఖరీదైన క్లిష్టమైన ఆపరేషన్లు స్వల్ప కాలంలో బిందుపల్లవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో 400 ఆపరేషన్లను డాక్టర్ బిందుపల్లవి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె హాస్పిటల్లో గురువారం సిబ్బంది, కుటుంబ సభ్యులు, పేషెంట్లతో, కలిసి కేక్ కట్ చేశారు. సంతాన సేఫల్యంలోనూ బిందుపల్లవి మంచి ఫలితాలు సాధిస్తున్నారు. సేవ సంతోషాన్నిస్తుందని ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె అన్నారు.

# శ్రామికవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానే

- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కార్మిక క్షేత్రాలు, కార్మిక వాడలు, ఉద్యోగ క్షేత్రాలు, బస్తీలు, గ్రామాల్లో ఎర్రజెండా రెపరెపలాడింది. సిపిఐ, అనుబంధ ప్రజాసంఘాలు, ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా 283 కేంద్రాల్లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, విద్యానగర్ బైపాస్ రోడ్డు, గ్రామపంచాయతి కార్యాలయం, ఆటో, హమాలీ, సింగరేణి ప్రధాన కార్యాలయం, రైతుబజార్, భవన నిర్మాణ కార్మికుల అడ్డా తదితర ప్రధాన సెంటర్లలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మేడే జెండాను ఆవిష్కరించారు, చికాగో అమరవీరులకు నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ మేడే అని అన్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె సందర్భంగా పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండాఅని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేసే కుట్రలకు పాల్పడుతోందని విమర్శించారు. చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకుదీఅప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడు కుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, జి నగేష్, కందుల భాస్కర్, భూక్యా శ్రీనివాస్, రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, దీటి లక్ష్మీపతి, బానోత్ గోవిందు, వంగ వెంకట్, అహీమ్, రమణమూర్తి, నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు, మాచర్ల శ్రీనివాస్, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధర్మరాజు, యూసుఫ్, నేరెళ్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, లక్ష్మి, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, షాహీన్, బత్తుల సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, ఆరెల్లి కృష్ణ, అబ్బులు, జహీర్, విజయలక్ష్మి, సప్పిడి కోటేశ్వరరావు, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఐదుగురు నిందితులకు జీవిత ఖైదు

**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:**-దుమ్ముగూడెం మండలం లచ్చిగూడెం గ్రామంలో 2020 ఫిబ్రవరి నెలలో జరిగిన హత్య కేసులో ఐదుగురు నిందితులకు యావజీవ కారాగార శిక్ష విధిస్తూ జిల్లా జడ్జి వసంత్ పాటిల్ గురువారం తీర్పు వెలువరించారు. కేసులో ప్రధాన ముద్దాయిలు లచ్చిగూడెం కు చెందిన సోందే ముద్ద రాజు, సొందే రవి, మృతుడు కారం రామకృష్ణ కు మధ్య భూ వివాదం ఉంది. ఈ నేపథ్యంలో సోందే ముదిరాజు, సోందే రవిలు మరొక ఐదుగురు నిందితులతో కలిసి కారం రామకృష్ణ చంపడానికి కుట్ర పన్ని, 2020 ఫిబ్రవరి 10 రాత్రి సమయంలో కారం రామకృష్ణ తన ఇంట్లో భార్య పిల్లలతో నిద్రిస్తుండగా కత్తులు, కర్రలతో వెళ్లి కారం రామకృష్ణను హత్య చేసి అడ్డు వెళ్లిన భార్యను తీవ్రంగా గాయపరిచారు. మొత్తం ఎనిమిది మంది నిందితులపై హత్యా నేరం మోపగా, విచారణ సమయంలో ఇద్దరు ముద్దాయిలు మరణించారు. ఒకరు నిర్దోషిగా విడుదలయ్యారు. మిగిలిన ఐదుగురు ప్రధాన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష, ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు జరిమానా విధిస్తూ గురువారం తీర్పును వెలువరించనైనది. తీర్పు అనంతరం జిల్లా జడ్జి ఉత్తర్వుల మేరకు నిందితులను దుమ్ముగూడెం పోలీసులు అదుపులోకి తీసుకొని ఖమ్మం జిల్లా జైలుకు తరలించారు. ఈ కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన విచారణ అధికారి అయిన ఇన్స్పెక్టర్ నల్లగట్ల వెంకటేశ్వర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అయిన రాధా కృష్ణ, పీవిడి లక్ష్మి, నోడల్ ఆఫీసర్ ఎస్సై ప్రవీణ్, లైజన్ ఆఫీసర్ వీరబాబు, దుమ్ముగూడెం కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ తిరుపతిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన





**పాల్వంచ టౌన్ మే 1 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో గురువారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో, వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవు గాని పాపారావు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు. అన్నదానానికి విరాళం పాల్వంచ మండలం కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి ) లో అన్నదానం నిమిత్తం హయ్యాల గిరి వెంకట ప్రసాద్, చర్ల కు చెందిన అమ్మవారి భక్తులు రూ.10,116 లను విరాళంగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేష వస్త్ర ప్రసాదమును అందజేశారు.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మే డే



**టేకులపల్లి మే 1 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లిలో 139వ మే డే వేడుకలను భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ ముందుగా ఏఐటీయూసీ ఎర్రజెండా ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, మేడే వర్ధిల్లాలని, చికాగో అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్సోర్సింగ్ కార్మికులు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే ఎన్నో హక్కులు సాధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎజ్జు భాస్కర్, గూగులోత్ శ్రీను, వాసం భద్రయ్య, అయిత శ్రీరాములు, సతీష్, నరేందర్, రాంబాబు, నరేష్, మధు, సోనీ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

- ఎర్ర జెండా బలపడితేనే శ్రామిక వర్గానికి మనుగడ
- కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా మేడే నిలవాలి
- సిపిఐ పార్టీ అనుబంధ కార్మిక సంఘం
- ఆధ్వర్యంలో ఇల్లెందులో ఘనంగా మేడే ఉత్సవాలు

**ఇల్లెందు టౌన్ మే 1 నవభూమి ప్రతినిధి:** పేదల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య పునరుద్ఘాటించారు. 139వ మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్ ,ఎస్ అండ్ పీసీ, సింగరేణి హస్పిటల్, 24 ఏరియా, కొమరయ్య విగ్రహం, మార్కెట్ యార్డ్, జిసిసి గోడౌన్, వార్షికోత్సవాల స్థూపం, 21 పిట్, విఠల్ రావు విగ్రహం, అఫ్జల్ స్థూపం వద్ద, బస్తీలు తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండాలను నాయకులు ఆవిష్కరించారు. వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతో పాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నాము అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య,గుగులోత్ కృష్ణ, టి వెంకటేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు, భూషణం, నూనె శ్రీనివాస్, చాంద్ పాష, ఎస్ రవి, హుస్సేన్, అనిత, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిక్కా శ్రీనివాస్, 23వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి, బైరవెని సదానందం, మదు, బొల్లి కోమరయ్య, వడ్ల శ్రీనివాస్, జంగంపల్లి మోజెస్, మంచాల వెంకటేశ్వర్లు, బొప్పశెట్టి సత్యనారాయణ, బొడ రవి, షెక్ వలి, రవిశంకర్, మురహరి, సురేష్, దీన్ దయాల్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.










# కేఓసిలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో మేడే



**టేకులపల్లి మే 1 నవభూమి ప్రతినిధి:** 139వ మేడేను పురస్కరించుకొని ఏఐటీయూసీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ ఆధ్వర్యంలో కేఓసిలో మేడే ఘనంగా నిర్వహించారు. మేడే పతాకాన్ని సీనియర్ కార్మికుడు శ్రీరాములు ఎగురవేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఫిట్ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కులం, మతం, ప్రాంతం అనే బేధాలు లేకుండా ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం జరుపుకునే పర్వదినం మే డే అన్నారు. 139 సంవత్సరాల క్రితం అమెరికా నడిబొడ్డులోని చికాగో నగరంలో కార్మిక వర్గం చేసిన పోరాటంలో వారు వేసుకున్న బట్టలు రక్తంతో తడిసిపోయి ఎర్రజెండాగా మారి శ్రామిక వర్గానికి మేడే జెండా అయిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలుచేసి కార్మికులు సాధించుకున్న చట్టాలను, హక్కులను కాలరాసి 44చట్టాలను 4కోడ్లుగా మలచి తిరిగి బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం నేటి పాలకులు అవలంభిస్తున్నారని, బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్ పెట్టుబడిదారులకు దాసోహం చేస్తుందని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచిందని, మరోపక్క ప్రైవేటీకరణ పేరుతో బొగ్గు బావులను ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదానీలకు కట్టబెడుతున్నారని, పేదవాడు మరింత పేదవాడుగా, ఉన్న వాడు మరింత ఉన్నవాడిగా మారుతున్నాడని, గతంలో ఎన్నడూ లేనివిధంగా వృద్ధిరేటు పడిపోయిందని, ఇది రానున్న కాలంలో చాలా ప్రమాదమన్నారు. చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక వర్గమంతా ఐక్యమత్యంతో కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్మెన్ ఇన్స్పెక్టర్ జిఎ శ్రీనివాస్, ఫిట్ సహయ కార్యదర్శి షెక్ సర్వర్, వెంకట నర్సయ్య, ధల్ సింగ్, కనకరాజు, జీవన్ కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు.

## కార్మికులారా ఏకంకండి: టియుసిఐ



**టేకులపల్లి మే 1 నవభూమి ప్రతినిధి:** మేడే జెండాను టేకులపల్లిలోని కాచినపల్లి అమరవీరుల స్థూపం వద్ద టియుసిఐ జెండాను, టియుసిఐ జిల్లా కమిటీ నాయకులు జరుపుల సుందర్ ఎగురవేశారు. అలాగే చుక్కాలబోడు క్రాస్ రోడ్ లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద టీయూసీఐ జెండాను మోటర్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గుగులోతు మదర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా నాయకులు జరుపుల సుందర్ మాట్లాడుతూ, కార్మికులు అందరూ ఐక్యతతో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన చట్టాలను తిప్పి కొట్టాలని, చికాగో నగరంలో జూట్ మిల్లు యాజమానికి వ్యతిరేకంగా పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో కార్మికులు ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ బ్రాంచ్ కమిటీ నాయకులు ప్రసాద్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు, పంతులు, లింగ, సుడిగాలి వెంకన్న, టి నరేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ మేడే వేడుకల్లో యారం పిచ్చిరెడ్డి






**బూర్గంపాడు మే 1 నవభూమి:** బూర్గంపాడు మే డే సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో పాల్గొన్న మినిమం వెజ్ బోర్డ్ మెంబర్ ఐటిసి, ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి భద్రాచల సీతారామచంద్ర స్వామి ప్రతిమను అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మినిమం వెజ్ బోర్డు చైర్మన్ జనక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

**వర్ధన్నపేట మే 1(నవ భూమి):** వర్ధన్నపేట మండలం ల్యాబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 100% పదవ తరగతి ఫలితాలు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగంలో మండల ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుని పాఠశాల ఆవరణంలో మొదటి మూడు స్థానాల్లో వచ్చిన విద్యార్థిని విద్యార్థులు సంఘ జయశ్రీ పబ్బోజు సుమిత్ పబ్బోజు మధుప్రియ లను పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపి,కేక్ కట్ చేసి, మిఠాయి పంచుకొని ఘనంగా వేడుకను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణు కుమార్ ఉపాధ్యాయులు, బాలకిషన్, వెంకటస్వామి, నాగరాజు, భూక్య హరిలాల్, శివకుమార్, జలగం రఘువీర్, ప్రభాకర్ లు,ఆప్ కమిటీ చైర్మన్ సునీత ,విద్యార్థుల తల్లిదండ్రులు నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు

# మేడే స్ఫూర్తితో కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## ■ న్యూడెమోక్రసీ, ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే




**గుండాల మే 1 నవభూమి:** ప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139వ మే డే సందర్భంగా గుండాల మండల కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో గుండాల (కొత్త గుంపు) సెంటర్లో హమాలీ సంఘం ఆధ్వర్యంలో, గుండాల ప్రధాన రహదారి పక్కల న్యూడెమోక్రసీ పార్టీ స్థలం (ఏపీఆర్) సెంటర్లో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు యాసారపు వెంకన్న లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టి యు అరెం నరేష్, పర్శక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, బానోతు లాలు, గుండాల మాజీ ఉపసర్పంచ్ మానాల ఉపేందర్, కల్తీ నరసింహారావు, మోకాళ్ళ సూర్యనారాయణ హమాలి సంఘం నాయకులు గడ్డం నగేష్, తాటి కృష్ణ, మెంతిని నగేష్, సత్తు సట్టు ధనరాజు, ఆవుల సదయ్య, చేబోతు రవి, మొక్క శంకర్, సుంచు శివ, బానోతు భాను, భవన కార్మిక సంఘం నాయకులు బానోతు చంధ్య మొక్క శ్రవణ్, దుబ్బ దేవేందర్, ఉప్పు వెంకటేశ్వర్లు, దేవి శెట్టి సీతారాములు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసయ్య, మెంతిని చిరంజీవి, ఈసం సుజాత, కొప్పుల రాణి, మోటార్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కేవిల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ పోరాటాలను బలోపేతం చేద్దాం

## ■ టియుసిఐ నేత కొమరం శాంతయ్య



**గుండాల మే 1 నవభూమి:** టి యు సి ఐ గుండాల ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గురువారం మేడే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మేడే సందర్భంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కార్యాలయం వద్ద టియుసిఐ జెండాను ఆ సంఘం గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య ఆవిష్కరించారు. జవ్వాజి సెంటర్ లో టియుసిఐ గుండాల ఏరియా కమిటీ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆవిష్కరించారు. పెట్రోల్ బంకు వద్ద టియుసిఐ ఏరియా కమిటీ సభ్యులు వసంత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో టి యు సి ఐ ఏరియా కమిటీ కార్యదర్శి కొమరం శాంతయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకులు ఈసం శంకర్, వాంకుడోత్ అజయ్ లు మాట్లాడుతూ కార్మికులు చికాగో నగరంలో 1986 మే 1న పాలకవర్గాల దమన కాండలో తమ రక్తాన్ని చిందించి, ఉరికొయ్యాలని సైతం లెక్కచేయకుండా పోరాడిన పోరాట ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని ప్రపంచమంతా ఆమోదించిందని వారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మిక హక్కుల్ని కాలరాస్తుందని, కార్మిక వర్గం పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలలో 15 చట్టాలను ప్రభుత్వం అడ్రస్ లేకుండా చేస్తూ, మిగతా 29 చట్టాలను నాలుగు లేబర్ కోడులను ఆమోదించి అమలు చేయడం వల్ల కార్మికులు కట్టు బానిసలుగా మారబోతున్నారని అన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాంత్రీకరణ పేరుతో ఎనిమిది గంటల పనిని పెంచుతూ 12 గంటలు పనిచేయిస్తూ కార్మికుల రక్తాన్ని మరింత పీల్చి పిప్పి చేస్తున్నారని వారన్నారు. భారత రాజ్యాంగం, కోర్టుల గురించి గొప్పలు వల్లించే పాలకులు సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పుని ఎందుకు అమలు చేయడం లేదో సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. శ్రామిక వర్గం జీవించడానికి సరిపడే వేతనాలు ఇచ్చేంతవరకు కార్మిక లోకం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను అప్పగించడం హేయమైన చర్యాగా వారు పేర్కొన్నారు. కార్మిక లోకం కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్, కార్మికుల రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, ప్రభుత్వ ఉద్యోగ భద్రతకై జీవించడానికి సరిపడే వేతనాలు, పెన్షన్ పెంపు, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోసం 139వ మే డే స్ఫూర్తితో పోరాటాలను ఉధృతం చేయాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఏరియా కమిటీ నాయకులు మొక్క నరి, కోడూరి జగన్, మాచర్ల కోటి సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ నాయకులు పూనెం మంగయ్య, తెల్లం రాజు, పూనెం లక్ష్మయ్య, ఈసం కృష్ణ, వూకె శ్రావణ్, ధరావత్ వాగ్య, కల్తి వెంకన్న, సనప కిషెంధర్, మోకాల పాపయ్య, ధరావత్ ఆల్యా, ధరావత్ మోహన్, ఉప్పు రాజ్ కుమార్, ఉప్పు వెంకటేశ్వర్లు, జాటోత్ భాను, ఎస్. కే .వసీం, నునావత్ శంకర్, ఉప్పు మహేష్, గంగాధరి కార్తీక్, నాగెల్లి తరుణ్, వాగబోయిన జగ్గారావు, ఎస్.కె కర్ముల్లా, ఎస్.కె బిల్లా తదితరులు పాల్గొన్నారు.

# శాంతిని నెలకొల్పాలి: జాతీయ మాల మహానాడు

**ఇల్లెందు మే 1 నవభూమి ప్రతినిధి:** జమ్ము కాశ్మీర్ లోని పాహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు అత్యంత దారుణంగా దాడి చేసి చంపడం చాలా బాధాకరమైన విషయమని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య అన్నారు. ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి. శాంతి వాతావరణం నెలకొల్పేలా ప్రభుత్వాలు కృషి చేయాలి. మతాలను టార్గెట్ గా చేసుకొని దాడులను కొనసాగించడం మంచిది కాదు. మత సామర్స్యం ప్రతికగా భారతదేశం ఉంటుంది. మరల ఇలాంటి ఉగ్రదాడులు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకురావాలి. పర్యాటకులపై దాడి చేయడం సరికాదు టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేయడం సరికాదు. ఇలాంటి చర్యల వల్ల భారతదేశంలో అశాంతి వాతావరణం నెలకొనే పరిస్థితి ఉంది. ఏ మతానికి సంబంధం లేని వారే టెర్రరిస్టులు, సంఘవిద్రోశక్తులు, దేశద్రోహులు. అలాంటి వారిని అన్ని కులాలు, మతాలవారు ముక్తకంఠంతో ఖండించాలి. ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడాలి. కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం కృషి చేయాలి. ఉగ్రవాదాన్ని మానవతా వాదులు అందరూ ఖండించాలి అని జాతీయ మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కాలే పుల్లయ్య మాట్లాడుతూ భారతదేశం విభిన్న మతాల సంస్కృతి ఈ దేశంలో అందరూ స్వేచ్ఛగా సమానంగా జీవిస్తున్నారు ఇటువంటి సంఘటనల వల్ల దేశంలో మత విద్వేషంలు ప్రబలే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేమూరి సాల్మన్ రాజ్, ఉపాధ్యక్షులు మలిపెద్ది కమల్, కార్యదర్శి అబ్బూరి సునీల్, సిహెచ్ రామకృష్ణ, మంద శ్యామ్, వి నవీన్ , వేమూరి రాజు, గుర్రం బిక్షపతి, సంద ప్రవీణ్, పీజే సుందరం, కమటం చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ శక్తి అవార్డు అందుకున్న గోనె రామారావు



**బూర్గంపాడు మే 1 నవభూమి:** బూర్గంపాడు మేడే శుభ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డులను ప్రధానం చేసింది. అందులో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పేపర్ పరిశ్రమ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు గోనె రామారావుకి రాష్ట్ర కార్మిక శాఖలేబర్‌బీ డైరెక్టర్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ కమిషనర్ శ్రీ డానా కిషోర్, ఐఏఎస్ చేతుల మీదుగా శ్రమశక్తి అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం నాకు సంతోషంగా ఉందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ముందు ఉంటానని, నా సేవలను కార్మికులే అంకితం చేస్తానని వివరించారు. నన్ను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక ప్రసాద్. సలహా మండలి సభ్యులు ఐ ఎన్ టీ యు సి ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, సీనియర్. కార్మిక నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, గౌనె దారుగా కార్మిక నాయకులు షేక్ అబ్దుల్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు





**గార్ల, నవభూమి,మే 1:** ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం గార్ల లో వివిధ రంగాలకు చెందిన కార్మికులు ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు, సిపిఎం పార్టీ అనుబంధ కార్మిక సంఘాల బాధ్యులు పతాకావిష్కరణ చేసి మృత వీరులకు నివాళులు అర్పించారు. కాగా సిపిఐ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గిరిప్రసాద్ భవనం, నెహ్రూ సెంటర్ లో, న్యూ డెమోక్రసి పార్టీ కార్యాలయంలో అఖిల భారత రైతు కూలీ సంఘం, న్యూ డెమోక్రసి, పార్టీల అనుభంద సంఘాల పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, అనుభంద సంఘాల బాధ్యులు మాట్లాడుతూ పాలక విధానాల వల్ల కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి సంఘటితం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టె బోయిన శ్రీనివాస్, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకుడు జడ, సత్యనారాయణ,సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసి మండల కార్యదర్శులు అలవాల సత్యవతి, జంపాల వెంకన్న, జి. సక్రు,ముల్కనూరు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్, ఈశ్వర లింగం, సుందర్ కుమార్, వెంకటేశ్వర్లు, నాగమణి, పోతుల నరసింహారావు, అలవాల రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పోరాటాలకు స్ఫూర్తి డే..మేడే

- కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దాం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- కార్మికోద్యమాలకు పాలకులు తలవంచక తప్పదు
- మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక చట్టాలను కాపాడుకుంటాం
- పాల్వంచలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా 139వ మేడే వేడుకలు








**పాల్వంచ మే 1 నవభూమి ప్రతినిధి:** కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. 139వ మే డే సందర్భంగా పాల్వంచ పట్టణ, మండల పరిధిలోని 60 సెంటర్లలో, ఏఐటియుసి అనుబంధ ప్రజా సంఘాలు కార్యాలయాల వద్ద అరుణ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానం కోసం చికాగో నగరాన ఉవ్వెత్తున సాగైన పోరాటంలో ఎందరో కార్మికులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసారని అన్నారు. ఆనాటి పోరాటమే ఎనిమిది గంటల పని విధానమని, కార్మిక చట్టాలని, చికాగో అమరుల స్ఫూర్తితో నేటి పాలకుల పై పోరాటాలకు కార్మికలోకం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి అనేక హామీలు గుప్పించిన అధికారం లోకి వచ్చినా కేంద్రంలోని బిజెపి సర్కార్ అధికారం చేపట్టిన తరవాత అనేక పోరాటాలుతో సాధించిన కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు, కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఈ కుట్రలను కార్మిక వర్గం ఉద్యమాలతోనే తిప్పికొట్టి సంక్షేమ చట్టాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన చట్టం, పారిశ్రామిక చట్టాలను సవరణ చేయడంతో పాటు సంస్కరణలు పేరుతో ఉద్యోగులను, కార్మికులను తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారని, ప్రభుత్వాల దుశ్చర్యలను కార్మికువర్గ పోరాటంతో ఎదిరించి హక్కులను కాపాడుకోవాలని అన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ చట్ట సభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చిందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ ఐ సి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కట్టబెట్టిందని విమర్శించారు. ప్రజల కోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని ఆరోపించారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బంగడుకుంటుందేతప్ప దేశ ప్రజలకు మోడీ ప్రభుత్వం చేసింది శూన్యమని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని అంతం చేసేలా బిజెపి వ్యవహరిస్తోందని, దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరం ఉందని, సామ్రాజ్యవాద శక్తుల చేతిలో మగ్గుతున్న శ్రమకవర్గాన్ని రక్షించేది ఎర్ర జెండానేని అన్నారు. 139వ మేడే స్ఫూర్తితో ప్రజాస్వామ్య రక్షణ, కార్మిక హక్కులు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, వీ పద్మజ, సీపీఐ, ఏఐటియుసి నాయకులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, చెన్నయ్య, నరహరి నాగేశ్వరరావు, శనగరపు శ్రీనివాస్, మన్నెం వెంకన్న, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, శెట్టి చేరాలు, జకరయ్య బిక్కులాల్ కొంగర అప్పారావు వల్లపు యాకయ్య, నిమ్మల రాంబాబు, కుర్రు రమేష్, ఇరుకులపాటి సుధాకర్, కొత్త సురేష్, పెద్ద వెంకటరామయ్య, రంజిత్, చెంచలపురి శీను, వెంకన్న, శివరామకృష్ణ, దుర్గా, నాగలక్ష్మి, రవి, కిరణ్, సత్యనారాయణ, కృష్ణవేణి, ఎండి పాషా, నారుపోగు రామయ్య, రమేష్, వెంకన్న, ఆదినారాయణ, సూరజ్, సత్యనారాయణ, మంజునాథ్, ఈసం రవి, వేములపల్లి శీను, అమృత రావు, చందులాల్, జరుపుల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం



**బూర్గంపాడు మే 1 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలో గల సారపాక లో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం (మే డే) ను ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఐటిసి పి ఎస్ పి డి గేటు ఎదురుగా ఉన్నటువంటి స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించారు. అనంతరం సారపాక ప్రధాన కూడలి వద్ద, ఏఐటీయూసీ కపర్తి భవన్ అదేవిధంగా మరికొన్ని పరిసర ప్రాంతాలలో రక్తం చిందించిన అమరవీరులను గుర్తు చేసుకుంటూ ఎర్రజెండాను ఎగురవేశారు. మే డే రోజున నిర్వహించిన కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షుడు సింగమనేని ప్రసాద్ మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికవర్గ డిమాండ్లకు మద్దతుగా గొప్ప అంతర్జాతీయ ప్రదర్శన కోసం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. 1886 మే 1న ప్రారంభమై మే 4న మార్కెట్ వ్యవహారంలో ముగిసిన యునైటెడ్ స్టేట్స్‌లో జరిగిన సార్వత్రిక సమ్మెను స్మరించుకోవడానికి అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఈ తేదీని ఎంచుకుంది అని ఆయన తెలియజేశారు. సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని చట్టబద్ధంగా స్థాపించడానికి, శ్రామికవర్గం యొక్క డిమాండ్ల కోసం, సార్వత్రిక శాంతి కోసం మే మొదటి తేదీన అన్ని సోషల్ డెమోక్రటిక్ పార్టీ సంస్థలు, అన్ని దేశాల ట్రేడ్ యూనియన్లు శక్తివంతంగా ఇచ్చే ప్రదర్శనే మే డే అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసిఐటిసి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్, ప్రధాన కార్యదర్శి సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారులు తన్నేరువెంకటేశ్వర్లు, స్వామి గౌడ్, పారుపల్లి శ్రీనివాస్, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ అధ్యక్షుడు పేరాల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ప్రజానాట్యమండలి కోటమర్తి శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బల్లెం నాగయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాయల నవీన్, జనరల్ సెక్రటరీ పత్యం ఉపేందర్ మహిళా కార్మికురాలు లక్ష్మి, భవన నిర్మాణ అధ్యక్ష కార్యదర్శులు శివ, వెంకటేశ్వర్లు, పార్టీ సీనియర్ నాయకులు గంట నరసింహారావు, రెడ్డి, లక్ష్మి, సీత, శివ, తదితరులు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో గురుకుల బాలికల ప్రతిభ



**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల కొత్తగూడెంలో బాలికలు పదవ తరగతి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించారు. పూజిత 558, భాను శ్రీ 545, సహస్ర 530, సనా ఆఫ్రిన్ 525, సంధ్య 521, రూబీ నా 503, నౌ షీన్ 503, అక్షయ 500 గా మంచి ఫలితాలు సాధించారు. ఉపాధ్యాయుల పట్టుదల విద్యార్థుల కృషి దీనికి తోడు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా మైనారిటీ గురుకులాల బాలికలు, బాలురు మంచి విజయాలతో ముందుకు సాగుతున్నారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయులు వారికి అర్థమయ్యేలా పాఠాలు చెప్పటం వారిపై శ్రద్ధ చూపటం ఈ విజయాలకు కారణం. జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, ఆర్ ఎల్ సి. ఎం. జె. అరుణ కుమారి, పాఠశాల ప్రిన్సిపల్ ఎం.ఏ. ఫర్ హిన్ బేగం విద్యార్థుల, వారి తల్లి తండ్రికి అభినందనలు తెలియజేశారు.

## నిరంతర సాధనతోనే ఫలితాలు సాధ్యం




**గార్ల, నవభూమి,మే 1:** నిరంతర సాధన, నైపుణ్యాత తోనే ఉన్నతమైన ఫలితాలు సాధ్యమవుతాయని మహబూబాబాద్ జిల్లా క్రీడాకాభివృద్ధి అధికారి జ్యోతి క్రీడాకారులకు సూచించారు. బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించ తలపెట్టిన వేసవి శిక్షణా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రమ శిక్షణ, కృషి, పట్టుదలతో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్ ఐ షేక్ రియాజ్ పాష, గార్ల సొసైటీ వైస్ చైర్మన్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ శీలం శెట్టి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మాలోతు కిషన్ నాయక్, సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, విశ్రాంత వ్యాయామ శిక్షణా ఉపాధ్యాయుడు వి. రామన్న,బాస్కెట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సూత్రపు జయశంకర్, బూర్ల చంద్రశేఖర్, రెడ్డి మల్ల ఉమేష్, ఉప్పరి శ్రీనివాస్, తోడేటి రాము,మహేష్, ఏసుమల్ల రాజశేఖర్, కోచ్ అలవాల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## బిల్ట్ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి

**మంగపేట,ఏప్రిల్ 01(నవభూమి):** మంగపేట మండలంలోని కమలాపూర్ బిల్ట్ కార్మికుల ఆధ్వర్యంలో మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు విజయరావు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్ట్ యాజమాన్యం కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని, దీనికి కార్మికులందరం ఐకృత కావలసిన ఆవశ్యకత ఉందని, మన హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేయడానికి ఐక్య సంఘటనగా ఏర్పడి ఉద్యమాలు చేయాలని మాట్లాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మానవకుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాధావత్ రాజు మాట్లాడుతూ దేశ సౌభాగ్యం కోసం, సార్వభౌమత్వం కోసం, దేశ ఆర్థిక పరిపుష్టి కోసం, సమాజ అభివృద్ధి కోసం అనునిత్యం వారి చెమటను ధారపోస్తూ శ్రమించిన కార్మికులు యాజమాన్యకు ఒంటెద్దు పోగోడాల కారణంగా, వారి స్వలాభం కోసం కర్మాగారాలను మూసివేస్తూ కార్మికుల యొక్క హక్కులను కాలరాస్తూ వారు కోట్లకు పడగలుతున్నారు. 2019లో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల కారణంగా కార్మికులకు కాస్త...

# ఘనంగా మేడే

**ఖమ్మం, నవభూమి మే 1:** చికాగో అమరవీరుల స్ఫూర్తితో 139 మే డే ను కార్మిక హక్కుల కోసం రాబోయే కాలంలో ఉద్యమాలు నిర్వహించాలని 139 మే డే ను పని గంటల పెంపుదలను కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తిట్టుకొట్టాలని లివింగ్ వేతనాల సాధనకై కనీస పెన్షన్కై పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్ యూనియన్ (అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి రామయ్య, టి యు సి ఐ నగర అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు, దీనికంటే ముందు యూనియన్ జెండాను మున్సిపల్ కార్యాలయం ముందు యూనియన్ అధ్యక్షులు దున్న గురవయ్య ఎగరవేశారు, ఈ సందర్భంగా జి.రామయ్య ములకలపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అసంఘటిత కార్మిక వర్గానికి ఎలాంటి సోషల్ సెక్యూరిటీ లేదని సంక్షేమ రాజ్యంలో సామాజిక భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమైన అని వారి విమర్శించారు ఒకపక్క కార్పొరేట్లకు రాయితీ ప్రకటిస్తూ కార్మికులకు వేతనాలు పెంచే విషయంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారన్నారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజేషన్ చేయాలని వారు డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో మూడు లక్షల మంది కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మేడే అమరవీరులు కార్మికుల యొక్క శ్రమకు తగ్గ ప్రతిఫలం కావాలని దోపిడీని అరికట్టాలని పోరాడితే ఇప్పుడున్న పాలకులు ఆ




కార్మికుల చట్టాలను మారుస్తూ కార్పొరేట్లకు అనుకూలంగా చేస్తున్నారని వారు ఆరోపించారు కావున మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంఘటిత అసంఘటిత కార్మిక వర్గం పోరాడాలని పిలుపునిచ్చారు దీనికంటే ముందు రామ నర్సరీ విజ్ఞాన కేంద్రం నుంచి ప్రదర్శనగా మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమాలు మున్సిపల్ వర్కర్ యూనియన్ నాయకులు కిన్నెర నారాయణ, బాబు, ధర్మయ్య, కాంతయ్య, ఉప్పిరెడ్డి యాదమ్మ గడ్డం వెంకన్న, రాధమ్మ, రఘు, నాగరాజు, నరసయ్య, అనిల్, సిపిఐ (ఎంఎల్ మాస్ లైన్) ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫామ్ పాండ్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి
- ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారం డ్రైడే నిర్వహించాలి
- నెలాఖరుకల్లా ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలి
- ప్రతి మండలానికి ఒక ఇటుక తయారీ యూనిట్
- పెండింగ్ రేషన్ కార్డులు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలి
- తాగునీటి సరఫరాలో సమస్యలను పరిష్కరించాలి
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

**కొత్తగూడెం మే 1 నవభూమి ప్రతినిధి:** రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యాప్తంగా పురోగతిలో ఉన్న పలు కార్యక్రమాలు,మే కార్యాచరణ పై జిల్లా వ్యాప్తంగా ఉన్న జిల్లా అధికారులు,తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపిఎంలు, పంచాయతీ సెక్రటరీ లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వ ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్వాడి సెంటర్లు,ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ఆసుపత్రులు, రహదారుల వెంట ఇంకుడు గుంతల నిర్మాణం, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు జిల్లాలో బోరు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతుల జాబితాను తయారు చేయాలన్నారు. తద్వారా బోరు ద్వారా వ్యవసాయం చేసే ప్రతి రైతు వ్యవసాయ క్షేత్రంలో ఫామ్ పాండ్ నిర్మాణం కచ్చితంగా ఏర్పాటు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. ఫామ్ పౌండ్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతలు ,ఫామ్ పౌండ్ వివరాలను జల్ సెం చెయ్ జెన్ భాగీ దారి పథకంలో భాగంగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ప్రతినెల మొదటి, మూడవ శుక్రవారం డ్రై డే నిర్వహించాలన్నారు. వ్యర్థ నిర్వహణలో భాగంగా జిల్లాలో ప్లాస్టిక్ వ్యర్థాల




నిర్వహణ యూనిట్లు ఇల్లందు, చుంచుపల్లి, అశ్వరావుపేట, మణుగూరులో స్థాపనకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో తలెత్తే సమస్యలను త్వరితగతను పూర్తి చేయాలని, త్రాగునీటి సరఫరా ఇబ్బందులు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేపట్టాలని ఆదేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో పడుతున్న ఫామ్ పౌండ్స్, రోడ్డు ఫార్మేషన్, ట్రంచ్ వర్కులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ ఉచితంగా ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్నామని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. మీ చివరి నాటికి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందరికీ ఏకరూప దుస్తులకు తయారీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 2025-26 వన మహోత్సవంలో భాగంగా విస్తృతంగా మొక్కలు నాటేందుకు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వనమాత్సవాంలో భాగంగా చింత, రాగి, సుబాబులు, వెలగా, సిస్సు, ఔషధ మొక్కలైన ఇప్ప, కరక్కాయ, తులసి, మొక్కలను నాటాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో సీడ్ బ్యాంకు ఏర్పాటుచేసి విద్యార్థులు విత్తనాలు సేకరించే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆయా కార్పొరేషన్లలో వచ్చిన దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. పరిశీలించిన పూర్తి చేసి అర్హుల జాబితా సిద్ధం చేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డు దరఖాస్తులను వారంలోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎన్నికల దరఖాస్తులు ఫామ్ 6,7, 8 లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పేదలలో బహు పేద లకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. జాబితాలో పేరు రానటువంటి పేదవారు ఉన్నట్లయితే వారిని కూడా జాబితాలో పొందుపరచాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అనసూయ, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, భూగర్భ జల అభివృద్ధి శాఖ ఎ డి రమేష్, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నళిని, తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలోని ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**పాల్వంచ మే 1 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణ పరిధి లోని ఆశ్రమ బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ గురువారం పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా పాఠశాలల్లోని ప్రతి తరగతి గదిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలు, చేయవలసిన మరమత్తులు గురించి పూర్తి వివరాలను ప్రధాన ఉపాధ్యాయులు బద్రుని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పున ప్రారంభం నాటికి పాఠశాలల్లో అన్ని సమస్యలు, మరమ్మతులను పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనానికి రంగులు వేయడం కొరకు ఎంత ఖర్చవుతుంది, ఏ రంగులు వేయాలి తదితర విషయాలపై అధికారులతో చర్చించారు. జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ ఆశ్రమ పాఠశాలను ఎంపిక చేసి పాఠశాల భవనానికి రంగులు వేయాలన్నారు. అనంతరం ఇదే తరహాలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు నూతన రంగులు వేసి పాఠశాలలో పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు నూతన హంగులతో స్వాగతం పలకాలన్నారు. ఈ పరిశీలనలో పాఠశాల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## కార్మికుల శ్రమను గౌరవించాలి

### - చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మే 1:** కార్మికుల శ్రమను గౌరవించి వారికి తగిన వేతనం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్యమండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు అన్నారు. మేడే సందర్భంగా సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో మదీనగూడలోని ద్వారక నగర్ లో గురువారం నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు, తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షుడు పులి అమృత్, సీపీఎం జిల్లా నాయకులు చల్లా శోభన్, భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని అన్నారు. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే ప్రపంచ కార్మిక దినోత్సవం అని పేర్కొన్నారు. కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా మే డే నిలుస్తుందని తెలిపారు.

# సిపిఐ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం







**అశ్వారావుపేట మే 1 నవభూమి:** ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేట సిపిఐ, ఏఐటియుసి మండల సమితి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మరియు ఏఐటియుసి కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సయ్యద్ మియాజాని భవన్ వద్ద ఏఐటియుసి జెండాను ఆవిష్కరించి భారీ ర్యాలీగా సిపిఐ ఆఫీసు నుండి మొదలుకొని మొదలుకొని బస్టాండ్ సెంటర్ మీదుగా అశ్వరావుపేట పట్టణం మొత్తం తిరుగుతూ ఏఐటియుసి యూనియన్ అడ్డాలు (లారీ వర్కర్స్ యూనియన్, ఆటో యూనియన్, చికెన్ మటన్ వర్కర్స్ యూనియన్, ట్రాలీ ఆటో యూనియన్, కార్ యూనియన్, మెకానిక్ వర్కర్స్ యూనియన్) వద్ద ఏఐటియుసి జెండా ను ఆవిష్కరిస్తూ భారీ ర్యాలీగా సయ్యద్ మియాజాని భవన్ (సిపిఐ పార్టీ ఆఫీస్) వద్ద ర్యాలీని ముగించడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాలలో (వినాయకపురం వాసుపాక ఉసిర్లగూడం,తిరుమలగుంట, గుమ్మడవల్లి, దురదపాడు, కుర్రోడు పంపు, నారాయణపురం, జగన్నాథపురం, కంభంపాడు, మల్లయ్య గూడం,దిబ్బ గూడెం, తాటినాగుల గుంపు, కోర్స గూడెం) లో ముందుగా సిపిఐ, ఐఐటియుసి ఆధ్వర్యంలో శాఖా కార్యదర్శుల సమక్షంలో సిపిఐ, ఏఐటియుసి జెండాలను ఆవిష్కరించి మండలంలోని అన్ని గ్రామాల సిపిఐ, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు ఈ భారీ ర్యాలీలో పాల్గొనడం జరిగింది. సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే) 1986లో అమెరికాలోని చికాగోలో ఆవిర్భవించింది అనీ,ఎన్నో కష్టాలను, కన్నీళ్లను అనుభవించిన కార్మికుల రక్తం నుండి పుట్టిందని, ఇప్పటికి 139 సంవత్సరాలు పూర్తి చేసుకుందని ఆయన అన్నారు. 1920లో మొట్టమొదటిసారిగా భారతదేశంలో మే డే ను నిర్వహించడం జరిగిందని, అప్పటినుండి 106 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలపై పోరాటాలు జరుగుతూనే ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.ఐఐటీయూసీ,ఎర్రజెండాను ఎవరు తయారు చేయలేదని ఆ ఎర్రజెండా కార్మికుల హక్కుల కోసం అసువులు బాసిన కార్మికుల,పోరాట యోధుల రక్తం నుండి పుట్టిందని ఆయన అన్నారు.బిజెపి ప్రభుత్వం సిపిఐ, ఐఐటియుసి కార్మిక శక్తులు కష్టపడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలోకి తొక్కుతూ ఆ కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ కార్మికుల హక్కులను హరిస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక శక్తులన్నీ ఏకమై తీవ్ర స్థాయిలో ఉద్యమించి కార్మిక హక్కులను సాధించుకోవలసిన బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఏఐటియుసి నాయకులు, కార్మికులు ఐక్యతతో కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ అశ్వరావుపేట మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం, సిపిఐ అశ్వరావుపేట మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ జైన్లావుద్దీన్,సిపిఐ అశ్వరావుపేట టౌన్ సెక్రటరీ నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, ఏఐటియుసి రాష్ట్ర సమితి సమితి సభ్యులు అబ్బాస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శిలు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, జోగిరాజు, ఏఐటియుసి నాయకులు దోమల అనిల్,ముత్తు, చెన్నారావు, షేక్ సైదా, రహమతుల్లా,గిరిజన సంఘం నాయకులు వగ్గెల అర్జునరావు,మహిళా సంఘం నాయకులు చీపుర్ల సత్యవతి, షేక్ రిజ్వానా, షేక్ దిల్షాద్, చింగారు లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్య కుమారి, షేక్ రసూల్ బి, కనితి శ్రావణి, పాలవలస రోహిణి, సజ్జ శ్రీను, యువజన సంఘం నాయకులు కలపాల రమేష్, సిపిఐ నాయకులు మున్నా, దూలం పోసి,మరియు సిపిఐ పార్టీ శ్రేణులు, ఏఐటియుసి కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మికుల చైతన్య దీప్తి మేడే స్ఫూర్తి

- మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో
- మేడే వేడుకలు



**జూలురుపాడు, మే 01 (నవభూమి ప్రతినిధి) :**-వీరులారా మీకు ఎర్రెర్ర దండాలు... పాదా పాదాన పరి పరి దండాలు... ఒక్క రోజైనా ఒక్కసారైనా కమ్యూనిస్టుగా బ్రతుకు నేస్తమా.. వర్గ రహిత స్వర్గమది మిత్రమా..అచట మానవతే వర్థిల్లును మిత్రమా అంటూ గీతాలు ఆలపిస్తూ ఎర్ర చొక్కాలు ధరించి కమ్యునిస్టు పార్టీల అనుబంధ కార్మిక సంఘాలు,కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అమరులైన నాయకులకు ఘన నివాళి అర్పించారు.సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో 139వ మేడే వేడుకల సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ జెండా ఎగురేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాలని,మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సి పి ఎం పార్టీ అనుబంధ కార్మిక సంఘం సి ఐ టి యు ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్





మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా దేశంలోని చికాగో నగరంలో లో కార్మికులు తమ హక్కుల సాధన కోసం,ఎనిమిది గంటల పని విధానం కావాలని తెల్లని వస్త్రాలు ధరించి శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శన పై కాల్పులు జరిపారు. వారి రక్తంతో ఎరుపెక్కిన ఎర్ర జెండా నే నేటికి కమ్యూనిస్టుల చిహ్నంగా మారిందన్నారు.సమ్మె చేస్తున్న కార్మికులపై కాల్పులు జరిపి సి పి ఐ (ఎం ఎల్) పార్టీలు మాస్ లైన్, న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు,నాగుల్ మీరా,గార్లపాటి వీరభద్రం,వల్లమల్ల సామేలు,గుడిమెట్ల సీతయ్య, నిమ్మటూరి లచ్చయ్య,చాంద్ పాష,గార్లపాటి శివకృష్ణ,కత్తి గోపి,వల్లమల్ల చందర్ రావు,కనక రత్నం,మధు,ఈశ్వర్,అభిమిత్ర, ధర్మా, గోపాల రావు, సిద్దు తది తరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే జారె శుభాకాంక్షలు





**దమ్మపేట మే 1 నవభూమి:** 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభినందించారు. గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయనను కలిశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలోని పలు పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది అశ్వారావుపేట నియోజకవర్గ విద్యా స్థాయిని ప్రతిబింబించడమే కాక ఉపాధ్యాయుల కృషికి తల్లిదండ్రుల ప్రోత్సాహానికి విద్యార్థుల పట్టుదలకు నిదర్శనమన్నారు అశ్వారావుపేట జవహర్ విద్యాలయంలో చదివే పి సాయిసంతోష్, కె వర్షిణి, సిహెచ్ శాంతి అను విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించటంతో ప్రత్యేకంగా సన్మానం నిర్వహించి విద్యార్థులను ప్రశంసిస్తూ యాజమాన్యాన్ని అభినందించారు.

# నిత్యం ప్రజలతో ఎమ్మెల్యే జారే బిజీ బిజీ

**దమ్మపేట మే 1 నవభూమి:** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిత్యం ప్రజలతో మమేకమవుతు వారి సమస్యలను పరిష్కరిస్తున్నారు. అర్ధరాత్రి సైతం ఆయన ప్రజల ఫోన్ లకు సమాధానం ఇస్తూ, ఆసుపత్రి లో ఎవరైనా ఉంటే వారికీ అవసరం అయిన వైద్య సాయం అందించేలా కృషి చేస్తున్నారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇల్లు,పెన్షన్లు, వందలాది మంది గండుగులపల్లి క్యాంప్ కార్యాలయం కి చేరుకుంటు తమ సమస్యలు ఆయన తో చెప్పుకుంటున్నారు. దీనితో ఎమ్మెల్యే బిజీబిజీగా ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చేస్తున్నారు. రోజులో దాదాపు 18 గంటలు ప్రజలకు ఎమ్మెల్యే అందుబాటులో ఉంటున్నారు.





# ఘనంగా మేడే ఉత్సవాలు

- నల్ల చట్టాలు రద్దు చేసే వరకు పోరాటాన్ని ఆపేది లేదు
- సిఐటియు ఆధ్వర్యంలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

**భద్రాచలం మే1 నవభూమి ప్రతినిధి:** కార్మిక చట్టాలను కాలరాస్తూ హక్కులను తుంగలో తొక్కుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలు రద్దు చేసేంతవరకు కార్మిక పక్షాన పోరాటాలను ఆపేది లేదని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొలగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం. బి నర్సారెడ్డిలు స్పష్టం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో మే డే 139 వ వేడుకలను పట్టణవ్యాప్తంగా కార్మికుల అడ్డాల వద్ద అట్టహాసంగా ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని విజయవాడ చెందుపాటి లారీ ట్రాన్స్పోర్ట్ కార్యాలయం ముందు చెన్నుపాటి హమాలీల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఏరియాలో మోటర్ మెకానిక్ ఫౌండ్రి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పండ్ల వర్తక సంఘం ఫుట్పాత్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫారెస్ట్ ఆఫీసర్ వద్ద అంగరంగ వైభవంగా మేడే ఉత్సవాలను నిర్వహించారు షాప్ ఎంప్లాయిస్ యూనియన్ల ఆధ్వర్యంలో ఆయా కార్మిక అడ్డా ల వద్ద మేడే జెండాలను ఆవిష్కరించారు. ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు కార్మికుల జెండాను ఎగరవేశారు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా జెండా ఆవిష్కరించి కార్మికులకు మిఠాయిలను పంచిపెట్టారు. టీఎస్ ఆర్టీసీ ఎస్డబ్ల్యుఎఫ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులు ఆస్పత్రి ఆవరణలో మే డే వేడుకలు నిర్వహించగా సిఐటియు నాయకత్వం హాజరై హక్కుల కోసం ప్రసంగించారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను నిర్వహించి హక్కుల కోసం ఉద్యమిస్తామని ప్రతిజ్ఞ పునారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలిలా వద్ద మేడే జెండాలను ఆవిష్కరించగా పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణవ్యాప్తంగా అన్ని కార్మిక వాడలలో సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన 139 వ మేడే ఉత్సవాలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు కొనగాని బ్రహ్మాచారి పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డిలు మాట్లాడుతూ చికాగో నగరంలో హక్కుల కోసం ఉద్యమించి తమ




ప్రాణాలను అర్పించిన అమరవీరుల రక్తంతో తడిసిన ఎర్రజెండా కార్మికులకు అండ అని స్పష్టం చేశారు. కార్మికులు హక్కుల కోసం పోరాడేందుకు ఐక్యంగా ముందుకు వెళ్లాలని కోరారు. సంఘటిత అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేందుకు కార్మికుల చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం కోడ్లను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని కార్మిక హక్కులను కాల రాసే నల్ల చట్టాలు రద్దు చేసే అంతవరకు కార్మికుల ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లకు కనీస వేతనాన్ని అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కాక కార్మికుల మిస్మరిస్తుందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోకపోతే కార్మికుల ఆగ్రహానికి బలికాక తప్పదని హెచ్చరించారు. భద్రాచలం పట్టణవ్యాప్తంగా నిర్వహించిన ఈ మేడే వేడుకలలో సిఐటియు నాయకులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ కొలగాని రమేష్ అప్పారి రాము ఎస్ అజయ్ కుమార్ సతీష్ బాబు కార్పెంటర్స్ యూనియన్ నాయకులు అప్పారి రాము మధుసూదనా చారి చాట్ల శ్రీనివాసరావు చెన్నుపాటి యూనియన్ నాయకులు శ్రీను ఫ్రూట్స్ వర్కర్స్ నాయకులు వేల్పూరి రాము బాలాజీ టూరిజం నాయకులు అంబుజీరత్నం గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు రవి, రాయల రాములు, షాప్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంతోష్, ప్రభుత్వ ఏరియాస్పత్రి శానిటేషన్ నాయకులు కృష్ణ, గీత పెయింటర్స్ యూనియన్ నాయకులు జాకీర్ వేణు, భవన నిర్మాణ సంఘం నాయకులు గజ్జల సూర్యరాజు, గుమ్మడి నాగరాజు తోపాటు వివిధ స్కీమ్ వర్కర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో శ్రామిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఎలక్ట్రికల్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే

- పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు




**భద్రాచలం మే 1 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ ( టి పి ఈ టి ఎఫ్) భద్రాచలం యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా యూనియన్ కార్మికులందరూ కలిసి జండా ఆవిష్కరణను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ .తెల్లం వెంకట్రావు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఆయన కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మికులందరూ కలిసిమెలిసి ఉండాలని ప్రతి పరిశ్రమకు మరియు సంస్థలకు అన్ని విభాగాలకు కార్మికులు కీలకమని తెలిపారు. కార్మికులకు ఎటువంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకు వస్తే తగిన పరిష్కారం అందిస్తానని తెలిపారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ కార్మికులు తప్పకుండా యూనియన్ సభ్యత్వం మరియు భవన నిర్మాణ కార్మికుడిగా ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డును పొంది ఉండాలని మరియు నిర్ణీత సమయంలో కార్డు రెవిన్యువల్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం అనంతరం మహల్గాం లో జరిగిన ఉగ్రవాదులు దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలియజేస్తూ భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఇటువంటి




ఘటనలు జరగడానికి తావు ఇవ్వకూడదని నిరసన వ్యక్తం చేస్తూ కార్మికులందరూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ సిహెచ్.సుధాకర్, సెక్రటరీ ఎస్.కె రహీం, ట్రెజరర్ యం.పుల్లారావు గౌరవ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్, యూనియన్ సభ్యులు పూర్తిస్థాయి పాల్గొన్నారు.

# రోటరీ నగర్‌లో మామిడి పండ్ల రైతు బజార్

**ఖమ్మంనగరం, నవభూమి, మే01:** ఖమ్మం జిల్లా మరియు పట్టణవాసులకు కార్బైడ్ రహిత మామిడి పండ్లను అందుబాటులో ఉంచడానికి ఖమ్మం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, ఉద్యాన శాఖ మరియు మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో రోటరీ నగర్ నందు మామిడి రైతు బజార్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మామిడి రైతు బజార్లో ఉత్సాహవంతులైన ఆదర్శ రైతులు అందరికీ ఆరోగ్యాన్ని ఇచ్చే కార్బైడ్ రహిత మామిడి అనగా సహజ సిద్దంగా రైపనింగ్ చాంబర్లో మాగించిన పండ్లను విక్రయించడానికి అందుబాటులో ఉంచారు. ఈ రోజు మామిడి మార్కెట్ లో బంగినపల్లి, హిమాయత్, చిన్న రసాలు, పంచదార రసాలు, ముంత మామిడి రకాలు మరియు పచ్చడి కాయలు అందుబాటులో ఉన్నవి. ప్రతి రోజు ఉద్యాన అధికారుల పర్యవేక్షణ లో నిర్వహించబడుతుంది. కనుక ప్రజలు వీధి వ్యాపారుల ప్రాంగణం, రోటరీ నగర్ నందు ఏర్పాటు చేసిన మామిడి రైతు బజార్లో కార్బైడ్ రహిత మామిడి పండ్లు కొనుగోలు చేయగలరని జిల్లా ఉద్యాన అధికారి ఎం.వి.మధుసూదన్ తెలిపారు.







# సాయిబాబా గుడి పాలక అధ్యక్షుడుగా కొమ్మనాపల్లి ఆదినారాయణ



**భద్రాచలం మే 1 నవభూమి ప్రతినిధి:** స్థానిక శ్రీ సాయిబాబా గుడి పాలకవర్గ అధ్యక్షుడిగా కొమనాపల్లి ఆదినారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్,డిసిసి అధ్యక్షులు పోదెం వీరయ్య పాల్గొన్నారు. పాలకవర్గ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కొమ్మనపల్లి ఆదినారాయణ. మాట్లాడుతూ బాబా గుడి అభివృద్ధిలో నా వంతు సహకారం మీ అందరి ఆదరాభిమానాలతో గుడి అభివృద్ధికి పాటుపడతానని ప్రమాణం చేశారు . ఈ కార్యక్రమంలో కురిచేటి శ్రీనివాసరావు. స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక పని గంటలు కార్మిక రక్తాన్ని పీల్చిపిప్పి చేయడమే

- 139వ మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కొరకు ఉద్యమించాలి
- మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ



**ములకలపల్లి మే 1 నవభూమి:** ములకలపల్లి మండల వ్యాప్తంగా 139 వ మేడే కార్యక్రమాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముకమామిడి, తిమ్మంపేట, కమలాపురం, చలమన్న నగర్, రాచ్చన్న గూడెం సెంటర్లలో మే డే కార్యక్రమాలు నిర్వహించి. ఈ సందర్భంగా మేడే జెండాను కార్మిక సంఘ మరియు హమాలి సంఘ నాయకులు ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ, మాస్ లైన్ మండల కమిటీ నాయకులు మాట్లాడుతూ..139 వ మే డే స్ఫూర్తిని తీసుకొని పని గంటల పెంపుదలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్సను తిప్పి కొట్టాలని, లివింగ్ వేతనాల సాధనకై, కనీస పెన్షన్ కై కార్మికులందరూ ఐక్యమై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. 1886 మే ఒకటిన పాలక వర్గాల దమనకాండలో అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం రక్తం చిందించింది. ఉరికొయ్యలను సైతం లెక్క చేయ సాధించిన పోరాట ఫలితమే 8 గంటల పనిని ప్రపంచం ఆమోదించవలసి వచ్చిందని, చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు చేపట్టాలనీ కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. కార్మిక హక్కులు కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కు వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. నేడు యాంత్రికరణతో శ్రమికుడు ఎనిమిది గంటల పనిని నాలుగు గంటలకు కూడా చేసిన సరిపోతుంది. కానీ పెట్టుబడుదారులు నేడు కార్మిక రక్తాన్ని మరింత పీల్చిపిప్పి చేసి,సంపద పోగు చేసుకోవడానికి 12 గంటలు పని పెంపుదల ముందుకు తీసుకొస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ లో పని గంటలు పెంపు ప్రతిపాదించారు. అధిక పనిగంటలతో శ్రమజీవుల రక్తాన్ని పీల్చి పిప్పి చేసే లక్ష్యం తప్ప మరొకటి కాదు.ఎనిమిది గంటల పనితోనే పరిశ్రమిక వేత్తలు గణనీయంగా అభివృద్ధి అయ్యారు. ప్రపంచంలోనే ఆదాని మూడవ స్థానానికి, దేశంలో అంబానీ అత్యంత సంపద గల వారిగా నిలిచారు.12 గంటల పనితో ఎంతో అభివృద్ధి కావాలనుకున్నారు,ఇప్పటికే 70 శాతం దేశ సంపద కేవలం 5 శాతం గల ధనికుల చేతుల్లో ఉందని, 30 శాతం సంపద 95 శాతం గల ప్రజల చేతుల్లో ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. ఈ స్థితిలో పని గంటలు పెంపను మేడే స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. 139 వ మేడే సందర్భంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ రేషన్ కై,సమాన పనికి సమాన వేతనంకై, ఉద్యోగ సామాజిక భద్రతకై,జీవించడానికి సరిపడే లీవింగ్ వేతనానికై, పిఎఫ్ ఈఎస్ఐ మరియు సంక్షేమ బోర్డుకై పోరాడాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ అమలు నిలుపుదల కోరుతూ మే డే ను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న నాయకులు కార్మిక సంఘ మండల కార్యదర్శి శాస్త్ర శాస్త్రబోయిన వెంకటేశ్వర్లు,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు, పుప్పాల నాగేశ్వరరావు, బండారు నాగేంద్రబాబు, పద్దం లక్ష్మణరావు హమాలీ సంఘ నాయకులు బత్తుల ఆంజనేయులు గడ్డిగుర్ల ఐలయ్య పార్టీ గ్రామ కమిటీ నాయకులు కీసరి బాబురావు కొండ్రు శ్రీను కీసరి గోపాలరావు కనితి వెంకటేశ్వర్లు కొర్సా రాంబాబు, మడకం ఎర్రన్న, కారం పండు, మడకం రవి, మడకం అది, సవాళ్ల శివ తిమ్మంపేట గ్రామ కమిటీ కార్యదర్శి చుక్కా వెంకన్న, సీనియర్ నాయకులు ఊటుకూరి జోగానందం, కోటోజి ఆదిలక్ష్మి, కడారి మంగమ్మ, గ్రామ నాయకులు పోతుగంటి లక్ష్మయ్య, చుక్కా శ్రీను,రాయల నారాయణ లింగంపల్లి మధు, వనమా వరప్రసాద్, కోటోజి సుధాకర్, పుట్టతోగు గ్రామ కమిటీ కార్యదర్శి సున్నం కృష్ణ తదితర కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**జూలురుపాడు, మే 01 (నవభూమి ప్రతినిధి):-** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఐ ఎన్ టి యూ సి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా లేళ్ల వెంకటరెడ్డి,మంగి లాల్ హాజరై కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు మాట్లాడుతూ 18వ దశకంలో కార్మికులు శ్రామికుల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా 1884లో అమెరికాలోని చికాగో నగరంలో ప్రైవేటీకరణ పారిశ్రామికీకరణ విధానానికి ,18 గంటల పని దినానికి వ్యతిరేకంగా పురుడుపోసుకున్న ఉద్యమమే ప్రపంచ కార్మిక ఉద్యమం 1886లో చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా నిరసన ర్యాలీ జరుపుతున్న కార్మికులు పై దురాక్రమంగా అమెరికా ప్రభుత్వ ఆదేశానుసారం పోలీస్ కాల్పులలో అక్కడికక్కడే ఆరుగురు చనిపోవడం వందలాదిమంది గాయపడటం జరిగింది దీనికి కారణం ఇట్టి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న కార్మిక నాయకులే కారణమని నలుగురు కార్మిక నాయకులను ఉరి తీయడం దుర్మార్గమైన చర్య ఇటువంటి దురాగతాలను చూసి చలించి పోయిన ప్రపంచ కార్మికులు సైతం స్పందించి యూరోప్ దేశాలలో కాకుండా ప్రపంచవ్యాప్తంగా అలముకున్న ఉద్యమమే కార్మిక ఉద్యమం. ఈ ఉద్యమంలో ఎందరో కార్మిక నాయకులు కార్యకర్తలు అసువులు బాసిన ఘటనలు జరిగాయి.ఆనాటి నియంతలైన ముస్సోలిని,జర్మనీ నియంత హిట్లర్,ప్యారిస్ నియంత జనరల్ ఫోక్ లు సైతం ఈ పోరాటానికి తలవంచక తప్పలేదు. ఎందరో త్యాగధనుల పోరాట ఫలితంగా కార్మికులు హక్కులు సాధించారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప అని నినదించిన త్యాగధనులను స్మరించుకుంటూ జరుపుకునే మే నెల ఒకటవ తేదీని మే డే జరుపుకుంటాం అని అన్నారు.అమరులకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ అనుబంధ యూనియన్ జెండాను హమాలి వర్కర్స్ నాయకులు కాకటి వెంకటేష్ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన మండల అధ్యక్షులు కంచర్ల హరీష్,దొండపాటి వాసు,ఏపూరి నరసింహారావు,రామిశెట్టి నాగేశ్వరరావు,తోట శ్రీను,నర్మినేని పుల్లారావు, కొండెం జోగారావు, రామకృష్ణ, నాగరాజు,ముత్తినేని గోపి,పాతర్లపాటి సతీష్, దేవరకొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యం గిరిజన ముద్దు బిడ్డ తాటి అనిల్

## దమ్మపేట మండలంలో 10వ తరగతిలో టాపర్ అనిల్ మార్క్



**బూర్గంపాడు మే 01 నవభూమి:** సమాజానికి విజ్ఞానానికి ఆమడ దూరంలో ఉన్న గిరిజన ముద్దు బిడ్డా బూర్గంపాడు మండల పరిధిలో గల ఉప్పుసాక గ్రామ పంచాయతీ ఎస్టీ కాలనీ కాపరస్తులు తాటి వెంకట రామారావు కుమారుడు తాటి అనిల్ మార్క్ దమ్మపేట టి జి టి డబ్ల్యూ యు ఆర్ జె సి గురుకుల పాఠశాలలో టెన్త్ క్లాస్ 557 మార్కులతో దమ్మపేట మండలంలో ఫస్ట్ ర్యాంక్ సాధించిన అనిల్ మార్కుకు అనేకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తన కుమారుడు సాధించిన మార్కులు ఎంతో ఆనందాన్ని ఇచ్చాయని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదివి మంచి మార్కులతో పాసై ఉన్నతమైన స్థానంలో ఉండాలని తల్లిదండ్రులు సూచించారు. తన బాబు సెలవు దినాల్లో ఇంటికి వచ్చిన సెల్ ఫోన్ ని సరిగా చూసేవాడు కాదని ఎప్పుడూ చదువుతూ ఉండేవాడని రోజుల్లో విద్యార్థులు సెల్ ఫోను ఎక్కువగా వాడకుండా చదువు పట్ల శ్రద్ధ చూపాలని భవిష్యత్తులో మంచి మార్కులతో పాసై ఒక ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఇద్దరు మార్కులు తన కుమారుడు సాధించడానికి గల కారణం మొదటిగా గురువులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,తన కుమారుని ఆశీర్వదించి అనేకులకు స్వీట్లు పంపిణీ చేశారు

# రైతులకు రోల్ మోడల్‌గా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**దమ్మపేట మే 1 నవభూమి:** వ్యవసాయంలో నూతన విధానాలు అవలంబిస్తూ అధిక దిగుబడి సాధిస్తూ ఎరువులు లేకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేస్తూ రైతులకు రోల్ మోడల్ గా నిలుస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వతహాగా రైతు గెలిస్తే అభివృద్ధి లేదంటే ప్రశాంతంగా వ్యవసాయం అది ఆయన స్టైల్ దమ్మపేట మండలం లింగాలపల్లి లో ఐదేళ్ల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 5 ఎకరాలలో అధిక సాంద్రతతో మామిడితోట పెట్టారు. ఈ తోటలో సేంద్రియ వ్యవసాయంతో విదేశాలకు ఎగుమతి చేసే మామిడిని పంపించారు. ఎకరానికి 5 టన్నుల కు రూ.రెండున్నర లక్షల లాభాలు గడించారు. హైదరాబాద్ డెక్కన్ ఇంటర్నేషనల్ కంపెనీ వాళ్లు గురువారం కొనుగోలు చేశారు. దుబాయ్ కి ఎగుమతి చేస్తున్నారు.

# దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె సుడిగాలి పర్యటన





**దమ్మపేట మే 1 నవభూమి:** దమ్మపేట మండలం గురువారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన నిర్వహించారు. అనంతరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి పలువురు విద్యార్థులను అభినందించారు.ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో వేడుకలు నిర్వహించి పలు గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించారు. నాగుపల్లి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వేసవి క్రీడా శిక్షణ తరగతులను ప్రారంభించారు. చలమప్పగూడెం కొమ్ముగూడెం గ్రామాలలో ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులను ఆశీర్వదించారు.గణేష్ పాడు వద్ద జరుగుతున్న బీటి రహదారి నిర్మాణ పనులు పరిశీలించారు. మొద్దులగూడెం గ్రామంలో మొరంపూడి వెంకటేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక రిసెప్షన్ రాచూరుపల్లి పంచాయతీ దిబ్బగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను కుమారుడి వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొద్దులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటికి అర్హురాలైన దేవర్ల చెన్నమ్మ ఇంటి స్థలాన్ని పరిశీలించారు. చలమప్పగూడెం గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న మాజీ సర్పంచులు నారబోయిన నరసింహారావు, బండారి సురేష్ ని పరామర్శించారు.

# పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచలో ఘనంగా 139వ మేడే వేడుకలు

## ■ అకాశంలో రెప రెప లాడిన అరుణ పతాకాలు

**పాల్వంచ మే 1 నవభూమి ప్రతినిధి:** పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ లో గురువారం 139వ మే డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక్క యూనియన్ తమ తమ కార్యాలయల ముందు అరుణ పతాకాలు ఎగురా వేశారు. గురువారం తెల్లవారు ఝాము నుండే కార్మికులు తమ కార్యాలయాలను ఎర్రని జెండాల తొరణాలతో అలంకరించారు. టి ఆర్ వి కె ఎస్ యూనియన్ ఆధ్వర్యంలో..... 139వ ప్రపంచ కార్మిక మే డే దినోత్సవ సందర్భంగా గురువారం కేటీపీఎస్ కు చెందిన టి ఆర్ వి కె ఎస్ ప్రాంతీయ కార్యాలయం వద్ద మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ పాల్గొని ముందుగా చికాగో అమరవీరులకు, విద్యుత్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రమేష్ పతాక అవిష్కారణ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలను ప్రైవేటు కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నదని , నాలుగు నల్ల చట్టాలను కార్మికులకు వ్యతిరేకముగా తీసుకు వస్తున్నదని వీటిని వ్యతిరేకించడం కోసం అన్ని విద్యుత్ కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. ఆర్టిజన్స్ అపోహలకు పోకుండా టిఆర్వి కెఎస్ సంఘం తో ప్రయాణించాలని, ఇపిఎఫ్ టూ జీపీఎఫ్, ఇతర ముఖ్య సమస్యల పరిష్కరం కొరకు టి ఆర్ వి కె ఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జన్కో నాయకులు, కేటీపీఎస్ రెండు రీజియన్స్ నాయకులు, బ్రాంచ్ నాయకులు, వైటిపిఎస్ రీజియన్ నాయకులు, భారీ సంఖ్యలో కార్మిక సోదరులు, ఆర్టిజన్నదితరులు పాల్గొన్నారు. 1535 యూనియన్ ఆధ్వర్యంలో..... మే డే సందర్భంగా 1535 యూనియన్ ఆధ్వర్యం లో మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ 'మేడే' శ్రమశక్తి, అవార్డు గ్రహీత, ఎం ఏ. వజీర్ ముఖ్య అతిధి గా పాల్గొని పతా కావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిస్కరంలో తమ యూనియన్ ఎప్పుడు ముందంజ లో ఉంటుందన్నారు. భవిష్యత్తు లో కూడ కార్మికులను పొట్టలో పెట్టుకొని కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ నాయకులు, జెన్కో కమిటీ నాయకులు, రీజినల్ నాయకులు, సర్కిల్ నాయకులు, ఆర్టిజన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు. హెచ్ 142 యూనియన్ ఆధ్వర్యంలో.... తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) ఆధ్వర్యంలో గురువారం కేటీపీఎస్ ప్లాంట్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన మేడే కార్యక్రమానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు పాల్గొని చికాగో అమరవీరులకి నివాళులు అర్పించారు. తరువాత మేడే జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ చికాగో అమరవీరులు ప్రాణాలు సైతం అడ్డంపెట్టి కార్మికులకి 8 గంటల పని విధానాన్ని అమలయ్యేలా మన కార్మిక లోకానికి అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 2020 సంవత్సరం లో పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం అప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి అన్యాయం చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్ శ్రీనివాసాచారి, వెంపటి వెంకటేశ్వర్లు, షేక్ సయ్యద్, ఎం శివరాం, ఎస్ నాగభూషణం, తోలేం కోటేశ్వరరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు. హెచ్ -82 ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా పాల్వంచ లోని స్థానిక కెటిపిఎస్ హెచ్ - 82 కార్యాలయం వద్ద మేడే జెండా ఆవిష్కరించి చికాగో అమరులకు నివాళులు అర్పించి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు జయరాజు, క్రిష్టా రెడ్డి లు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఎంతో మంది నేలకొరిగారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు కార్మికులు అనేక హక్కులు అనుభవిస్తున్నారని వారి స్ఫూర్తితో పోరాడాలని వారి ఆశయసాధనకోసం కార్మికులు ఐక్య ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ - 82 నాయకులు వెంపటి అనిల్, మహేశ్వరం శ్రీనివాస్, మసూద్, అడుసుమల్లి హనుమంతరావు , జామ్లు, రవీందర్, సమి, సాంబ, రాంబాయి, శోభ, మోహిన్ పాషా, సురేష్, కే. రవీందర్, శ్రీకాంత్, నవీన్ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.










# నీట్ అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి

**(1 వ పేజీ తరువాయి)** ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పరిధిలో మే 4న మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలనీ, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు.

పరీక్షకు ఒక రోజు ముందే పరీక్ష కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడ ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు. మే 4న ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇస్తామని, మధ్యాహ్నం 1.30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, అభ్యర్థులంతా తప్పనిసరిగా మధ్యాహ్నం 1.30 లోపే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డ్ ప్రింట్ అవుట్ తీసుకొని పరీక్ష కేంద్రాలకు రావాలని, అడ్మిట్ కార్డు లేకుండా పరీక్ష కేంద్రంలోకి అనుమతించరని, పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ ఒక కాపీ అడ్మిట్ కార్డ్ కలెక్ట్ చేసుకుంటారని, అభ్యర్థులు రెండు కాపీలు తీసుకుని రావాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు %హ్ట్ట్ప్:://అవవ్.ఖ్ఠ.అఱఎ.ఱఅ% పోర్టల్ నుంచి నీట్ ప్రవేశ పరీక్ష అడ్మిట్ కార్డ్ లను డౌన్ లోడ్ చేసుకోవాలని, అభ్యర్థులు ముందుగానే అడ్మిట్ కార్డ్ డౌన్లోడ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, పోస్ట్ కార్డు సైజు ఫోటో, ఫోటోతో కూడిన ఒరిజినల్ గుర్తింపు కార్డు (ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, రేషన్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్పోర్ట్...) తప్పనిసరిగా తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్, ట్యాబ్లెట్, బ్లూటూత్, స్మార్ట్ వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్, బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని, హాఫ్ హ్యాండ్స్ షర్ట్స్ వేసుకొని రావాలని, మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రం గేట్ మూసివేస్తామని, గేటు మూసిన తర్వాత ఎవ్వరిని లోపలికి అనుమతించమని, అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నీట్ పరీక్ష జిల్లా నోడల్ అధికారి నరేంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా మేడే వేడుకలు



**మహాముత్తారం మే01 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో మే డే దినోత్సవం సందర్భంగా హమాలి సంఘం (కోనంపేట) ప్రెసిడెంట్ తడాండ్ల కిష్టమూర్తి, మండల మినీ గూడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగమల్ల సడవలి రావు ఆధ్వర్యంలో జెండా ఎగరవేశారు. వారు మాట్లాడుతూ... కార్మికులు దేశానికి వెన్నెముక లాంటి వారని దేశంలో ప్రతి పౌరుడు కార్మికున్ని గుర్తించి గౌరవించాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కార్మికులకు కల్పించిన హక్కులను, చట్టాలను ప్రతి కార్మికుడు వినియోగించుకోవాలన్నారు. 1942 నుండి 1946 వరకు భారతదేశ కార్మికులకు బాబా సాహెబ్ అంబేద్కర్ బ్రిటిష్ వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా స్వాతంత్రానికి ముందే ఉన్న తరుణంలో కార్మికుల 14 గంటల పని దినాలను అంబేద్కర్ 8 గంటలు చేశారని గుర్తు చేసుకున్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కు వారి సమస్యల కోసం సమ్మె చేసుకునే హక్కును అంబేద్కర్ కల్పించారని స్త్రీ, పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఆనాడే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచాడని తెలియజేశారు. కనీస వేతన చట్టం చేయడం వెనుక బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఎంతగానో ఉందని కొనియాడారు. పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న కారల్ మార్క్స్ నినాదంతో ముందుకెళ్దాం అన్నారు. శ్రమజీవుల హక్కులకై అసువులు బాసిన కార్మిక సోదరులకు నివాళులు అర్పిస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాధారపు మల్లయ్య, మలిదశ ఉద్యమకారులు కంకణాల తిరుపతిరెడ్డి, రైతు సంఘం సభ్యులు గంధం వెంకటయ్య, రాధారపు పోచయ్య, దుగ్యాల బాపు తదితరులు పాల్గొన్నారు

# పోరాటం ద్వారానే హక్కులు కాపాడుకోవాలి





**పాల్వంచ టౌన్ మే 1 నవభూమి ప్రతినిధి:** సిపిఎం ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వివిధ ప్రాంతాల్లో జెండా ఆవిష్కరణలు జరిగాయి. ఈ సందర్భంగా మంచి కంటి నగర్ లో జరిగిన మేడే కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాలను రద్దుచేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉన్నదని అందులో భాగమే గతంలో ఉన్న 44 లేబర్ కోడ్ల స్థానంలో నాలుగు లేబర్ కోడ్ల తీసుకువచ్చి కార్మికుల హక్కులను హరించే పనిలో పడిందని దీన్ని కార్మికులు తీవ్రంగా ప్రతిఘటించాలని, రాజీలేని పోరాటాల ద్వారా కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ చట్టాలను తిప్పి కొట్టాలన్నారు. బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20వ తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు శ్రామిక వర్గం సిద్ధమవుతుందని,ఈ సమ్మెను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందన్నారు. కార్మికులను పని గంటలు పెంచి ఇష్టం వచ్చినట్లు శ్రమ దోపిడీ చేస్తామంటే సిపిఎం పార్టీ చూస్తూ ఊరుకోదని శ్రామికుల పక్షాన ప్రజలందరిని సమీకరించి రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం పాల్వంచ పట్టణ పార్టీ కార్యాలయంలో మేడే సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం. జ్యోతి జండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవికుమార్ పార్టీ పట్టణ కార్యదర్శి పి. తులసీరామ్ కార్యదర్శ వర్గ సభ్యులు కె.సత్య వి. సత్యవాణి ఎస్కే నిరంజన్ పట్టణ కమిటీ సభ్యులు సులోచన. క్రాంతి. మాధవి.రాములు సీనియర్ నాయకులు బాస నారాయణ సోమలింగం తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు






**అశ్వారావుపేట టౌన్ మే 1 నవభూమి:** మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు సంకేతమని, కార్మిక వర్గ విజయానికి చిహ్నమని కార్మిక వర్గ ప్రతిఘటన వల్లనే 8 గంటల పని దినం చట్టం చేయబడిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. గురువారం139 వ మేడే దినోత్సవం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఆఫీస్ హమాలి అడ్డ, భవననిర్మాణ కార్మికుల కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించి మేడే జెండాలు ఎగరవేశారు .ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ అధిక పని గంటలకు వ్యతిరేకంగా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అనేకమంది కార్మిక యోధులు త్యాగాలు చేశారని అన్నారు. కానీ నేడు బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం భారత కార్మిక వర్గాన్ని అణిచివేసి మేడే నాటి పూర్వపు దుర్మార్గపు రోజుల్లోకి తీసుకొని పోయేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నది అని అన్నారు. కార్మిక వర్గం అనేక ఏళ్లుగా పోరాటాలు త్యాగాలతో కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ గా తీసుకురావటం దుర్మార్గమని అన్నారు. లేబర్ కోడుల ద్వారా పెట్టుబడిదారులు తృప్తి పరచడం కోసమేనని కార్మికుల్ని కట్టు బానిసలుగా మార్చడం అని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మరింత పట్టుదలతో పోరాడుతూ మేడే అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలను ఉధృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కె నరసింహారావు సిపిఎం మండల కార్యదర్శి సోడెం ప్రసాదు అప్పన్న కామేశ్వరావు వెంకన్న బాబు చెన్నారావు లక్ష్మణరావు ఏసు నాగేంద్ర మడిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంపు ప్రారంభించిన వరంగల్ ఎంపీ




**జనగామ నవభూమి ప్రతినిధి మే 01-** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు.గురువారం హనుమకొండ, జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభోత్సవానికి శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు ఆదిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.చదువుతో పాటు ఆట, పాటలను నేర్చుకోవాలని,ఉజ్వలభవిష్యత్తు కోసం లక్ష్యాన్ని నిర్ణయించుకోవలంటే ఇదే సరియైన వయసు అని ఎంపీ పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలంటే విద్యార్థులు కష్టపడి చదవాలని, ఫోన్, టీవీలలో పిచ్చి పిచ్చి షో లు చూసి చెడు మార్గానికి ఆకర్షితులు కావద్దని ఎంపీ స్పష్టం చేశారు. పుస్తకాలు చదువుతూ విజ్ఞానం పెంపొందించు కోవాలని పిలుపునిచ్చారు. క్రీడలతో మానసికంగా దృఢంగాఉంటారనిచదువుల్లో మరింత రాణిస్తారని చెప్పారు. క్రీడలను, క్రీడారంగాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్టేడియాల అభివృద్ధికి నిధులను కేటాయిస్తుందని ఎంపీ తెలియజేశారు. అనంతరం సీఎం కప్ విజేతలకు ఎంపీ మెడల్స్ అందజేశారు. అనంతరం మేడే సందర్భంగా ఉమ్మడి వరంగల్జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలను వరంగల్ ఎంపీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, క్రీడలు మానసిక, శారీరక దృఢత్వంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని జయించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం ఎంపీ బాల్ బ్యాడ్మింటన్ ఆడి క్రీడాకారులు ఉత్సాహపరిచారు. ఈకార్య క్రమంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు అన్నదాతల ఆందోళన



**మహాముత్తారం మే01 నవభూమి ప్రతినిధి:** మహాముత్తారం మండలంలో వందల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లుగా రైతులు వాపోతున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి చేతికొందుకునే సమయంలో అకాల వర్షాలకు వరి పంట నేలరాలిందన్నారు. కిందపడిన వారిని చూసి రైతులు లబోదిబోమని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన వడ్లు తడిసి ముద్దయినవి. దేశానికి అన్నం పెట్టే రైతన్న నష్టపోకుండా ప్రభుత్వం పంట నష్టం జరిగిన ప్రతి రైతును ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని రైతులు వేడుకుంటున్నారు.

# ఆదర్శ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,మే 1 నవభూమి ప్రతినిధి:** పదవ తరగతి లో అగ్రశ్రేణి ఫలితాలు సాధించిన కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ విద్యార్థుల ను తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం అభినందించారు. 574 మార్కులు సాధించిన సిరి చందన,సాయి చరణ్య 565,అమూల్య 558 లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి శాలువాతో సన్మానించి అభినందించారు.పదో తరగతిలో గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆదర్శ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అబినందనీయమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆడిశనల్ కలెక్టర్ విజయ లక్ష్మి,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# రాజుపేటలో ఘనంగా ప్రపంచ కార్మికుల దినోత్సవం, ద్విచక్ర వాహనలతో భారీ ర్యాలీ



**మంగపేట,మే 01 (నవభూమి):** మంగపేట మండలం రాజుపేటలో శ్రీ హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్య క్షులు పిండిగా నా గరాజు ఉపాధ్య క్షులు శ్రీను ప్రధాన కార్యదర్శి హుస్సేన్ అధ్యక్షతన ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డేను ఘనంగా నిర్వహించారు. అనంతరం నడిమి గూడెం దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి గుండి దగ్గర నుంచి రమణక్కపేట ఊరు చివరి వరకు భారీ ద్వి చక్ర వాహనల ర్యాలీ నిర్వహించి రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ దగ్గర నినా దాలు చే సి జెండాను ఎగుర వేశారు.ఈ కార్యక్ర మంలో సిఐటీయూ నాయకులు రవి కార్మికులు బాలు, రమేష్,కృష్ణ,చెంచయ్య,రవి,సతీష్,వెంకటేష్,సత్యనారాయణ,సర్వేష్,కుమార స్వామి,సంతోష్, పుల్లా రావు,సలీమ్, శ్రీను,నాగ సమ్మయ్య, శివ,పాల్గొన్నారు

# దైవత్వానికి దారిదీపం మానవత్వానికి మరోరూపం

- యువతరానికి స్నేహ హస్తం,ఆపన్నులకు అభయ హస్తం
- దివ్యాంగురాలు విద్యకు మానవతా సాయం
- క్రీస్తు విశ్వాసులకు ఆధ్యాత్మిక మార్గం చూపుతున్న
- కతోలిక గురువు ఫాదర్ తల్లపనేని





**మోదుగు ఆదమ్/నవభూమి/ జూలురుపాడు-** ఆయనొక క్రైస్తవ ఆధ్యాత్మిక గురువు. ఆయన సేవ చేసే ప్రతి చోట తన ప్రత్యేకతను ముద్రించి ప్రజలకు గుర్తుండి పోయేలా శ్రమిస్తారు. ముఖ్యంగా యువతను సన్మార్గంలో నడిపించడానికి ప్రాధాన్యనిస్తారు.విధి వంచితులకు మానవతా సాయం చేయుటలో ముందుంటారు. పెద్దలు అప్పగించిన బాధ్యతలను త్రికరణ శుద్ధిగా నిర్వహిస్తారు. దైవ మానవ సేవలో పునీతమౌతూ రజిత జూబిలీ వైపు అడుగులు వేస్తున్న ఆర్ సి ఎం సంఘ ఆధ్యాత్మిక గురువు.ఆయనే ఖమ్మం సెయింట్ జోసఫ్ కో కెథడ్రల్ గుట్టల బజార్ విచారణ కర్తలు ఫాదర్ తల్లపనేని ఆంతోని.శుక్రవారం ఆయన గురు పట్టాభిషేక మహోత్సవం జరుపుకుంటున్న తరుణంలో ఆయన సేవల గురించి కొంత తెలుసుకుందాం.ఆయన నల్లగొండ జిల్లా మునుగోడు మండలం వెల్మకన్నే గ్రామంలో తల్లపనేని మెల్కిరాజు, లూర్ధమ్మ దంపతులకు జన్మించారు. ఆయన సోదరుడు ఫాదర్ రాయప్ప స్ఫూర్తి తో గురు సేవ చేయాలనే కోరిక తో కతోలిక గురు విద్యను అభ్యసించి ఖమ్మం పీఠాన్ని ఎంపిక చేసుకొని మొదట మిట్టపల్లి విచారణ సహాయ గురువు గా సేవలందించి విచారణ గురువు గా జూలురుపాడులో ఆరు సంవత్సరాలు ఆధ్యాత్మిక సేవలు అందించారు. ఆ సందర్భంలో అనేక మంది విద్యార్థులను చేరదీసి బావి జీవితంలో మంచి స్థితిలో స్థిర పడే విధంగా మోటివేట్ చేశారు.ఆయన స్ఫూర్తి అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిర పడ్డారు. ఖమ్మం ఆర్ సి ఎం పీఠానికి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చే కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణంలో విశేష కృషి చేశారు. మండల కేంద్రంలో మంచి మౌలిక వసతులు కలిగిన సెయింట్ అంటోనిస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు స్థలం ఏర్పాటులో ఆయన ముద్ర స్పష్టం.డయాసిస్ ఆధ్వర్యంలో అందరికీ ఆరోగ్యం పథకం ద్వారా రోగులకు మెరుగైన సేవలతో పాటు దీర్ఘ కాలిక రోగులకు బి పి,మధుమేహ రోగులకు తన స్వంత ఖర్చులతో నెల,నెలా మందులు ఇప్పించేవారు.ఆయన బదిలీ అయి 15 సంవత్సరాలు అయిన జూలురుపాడు ప్రజల మదిలో చెరగని ముద్ర వేశారు.తర్వాత పాపటపల్లి నూతన విచారణ గురువు గా బాధ్యతలు చేపట్టి చర్చి నిర్మాణం తో పాటు పాఠశాల ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించారు.అనంతరం ఖమ్మం పీఠంలో సువార్త ప్రకటించిన పురాతన సంఘమైన చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బనిగండ్లపాడు విచారణ బాధ్యతలు చేపట్టి చర్చి వజ్రోత్సవం సందర్భంగా నూతన దేవాలయాన్ని పునర్నిర్మాణం లో పాలు పంచుకొని గొప్ప వేడుకలు నిర్వహించారు.యువకులకు ఆధ్యాత్మిక నాయకుని గొప్పతనాన్ని విశదీకరించి అనేక మంది గురువిద్యను అభ్యసించే విధంగా తర్ఫీదు నిచ్చారు.2024 డిశంబర్ లో దశాబ్దాల చారిత్రక నేపథ్యం కలిగి మహోన్నత కతోలిక ఆధ్యాత్మిక శిఖరం ఎందరో విద్యార్థులకు నీడనిచ్చిన వట వృక్షం ఖమ్మం సెయింట్ జోసఫ్ కో కెథడ్రల్ గుట్టల బజార్ విచారణ కర్తలు గా బాధ్యతలు చేపట్టి పీఠాధిపతులు సగిలి ప్రకాష్ ఆశీస్సుల తో సంఘ పెద్దల సహకారంతో అభివృద్ధికి బాటలు వేస్తూ ఆధ్యాత్మిక సేవ తోపాటు మానవతా సేవలు అందిస్తున్నారు. ఇటీవల ఒక విద్యార్థిని అంగవైకల్యం తో పాటు ఆర్థిక వెనుక బాటులో వున్నప్పటికి విద్యలో రాణిస్తూ బీటెక్ చదువుతూ పేదింటి చదువుల తల్లిగా గుర్తింపు పొందారు.ఆమెకు విద్యలో తోడ్పాటును అందించాలనే సదుద్దేశ్యంతో సంఘ పెద్దల సహకారంతో ఆమెకు అవసరమైన ల్యాప్ టాప్ అందించి ఔదార్యాన్ని చాటారు. గత ఆదివారం ఆమెకు అందించారు.ఈ సందర్భంగా విద్యార్థిని వారి తల్లి దండ్రులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.సహకరించిన సంఘ విశ్వాసులను ఫాదర్ ఆంతోనీ అభినందించి ప్రశంసించారు.ఆధ్యాత్మిక గురువు గా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయన అభిమానులు ఆకాంక్ష వ్యక్తం చేస్తూ గురు పట్టాభిషేక మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# మేడే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

- టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్





**పాల్వంచ టౌన్ మే 1 నవభూమి ప్రతినిధి:** పాల్వంచలో స్థానిక టీ యు సీ ఐ కార్యాలయం అలాగే జి సి సి గోడౌన్ వద్ద అంతర్జాతీయ కార్మిక దినోత్సవం 139వ మే డే సందర్భంగా ఆర్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన టీ యు సీ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, టీ యు సీ ఐ పాల్వంచ ఏరియా కమిటీ అధ్యక్షుడు వేల్పుల రమేష్ జండాలను ఎగరవేశారు. అనంతరం కార్మికులను ఉద్దేశించి టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్ మాట్లాడుతూ 139 సంవత్సరాలకు పూర్వం కార్మికులను కట్టు బానిసలుగా చేసి, వెట్టి చాకిరీ చేపిస్తున్న సమయంలో కడుపు మండిన కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం అమెరికా దేశంలో చికాగో నగరంలో కార్మిక వర్గం సమ్మె చేస్తే, సమ్మె చేస్తున్న కార్మిక వర్గంపై ఆనాటి ప్రభుత్వం కాల్పులు జరిపి 8 మంది కార్మికులను చంపిందన్నారు. చికాగో అమరవీరుల అమరత్వం తో ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం ఆగ్రహ జ్వాలలతో 8 గంటల పని దినం కై నినదించి పోరాడారన్నారు. కార్మిక వర్గ పోరాటాలకు భయపడిన ప్రభుత్వాలు, యాజమాన్యాలు కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, కొన్ని హక్కులు, సౌకర్యాలు అనివార్యంగా కల్పించడం జరిగిందన్నారు. ఆనాటి కార్మిక వర్గం రక్త తర్పణంతో హక్కులు, సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను, సౌకర్యాలను కాలరాయడానికి పూనుకుందన్నారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి 8 గంటల పనిదినం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు తదితర హక్కులను కాలరాయడానికి పూనుకుందన్నారు. మేడే పోరాటస్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై, లివింగ్ వేతనాలు సాధనకై పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కల్లూరి కిషోర్, టి యు సి ఐ పాల్వంచ ఏరియా కమిటీ నాయకులు కుంజా భాస్కర్, పర్మి శివ, నాగేంద్ర,శ్రీను, చంద్రశేఖర్, హరి, వెంకటేష్ శివ, సుధాకర్, వివిధ విభాగాల కార్మికులు పాల్గొన్నారు

